
# ఆగమాగం ఓటేస్తే రైతు బతుకు ఆగమే!



# చీకటి రోజులు మళ్లొస్తయ్

- కరెంటు కోతలతో ఆగమైతం
- రాత్రుళ్లు జాగారం చేసుడైతది
- కాంగ్రెస్‌ను నమ్మితే మళ్లీ గోస పడుతం
- ఎట్టి పరిస్థితిలో నమ్మేదే లేదు
- స్పష్టం చేస్తున్న జిల్లా రైతులు

కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే పదేండ్ల కిందటి చీకటి రోజులు మళ్లీ వస్తాయని జిల్లా రైతులు అంటున్నారు. ఉమ్మడి రాష్ట్రంలో కరెంట్ కోసం తాము పడ్డ కష్టాలను ఇప్పటికీ మర్చిపోలేక పోతున్నామని స్పష్టం చేస్తున్నారు. దొంగ రాత్రి కరెంట్ ఇస్తే చలనకా, వాననకా బాయిల కాడనే పడుకునెటోళ్లమని, పాములు కుట్టి, కరంట్ షాకులు కొట్టి ఎంతో మంది చనిపోయిన విషయాన్ని గుర్తు చేస్తున్నారు. పదేండ్ల కింద అధికారంలో ఉన్న కాంగ్రెస్ ఒక్కనాడన్నా తమ గురించి పట్టించుకోలేదని, ఎట్లున్నరు.. ఎట్ల బతుకుతున్నరని ఒక్కనాడన్నా అడిగింది లేదని వాపోతున్నారు. ఇప్పుడు తిరిగి కాంగ్రెస్ అధికారంలోకి వస్తే అలాంటి పరిస్థితులు పునరావృతం అవుతాయని అంటున్నారు. అలాంటి చీకటి రోజులు తలుచుకుంటే భయమేస్తున్నదని ఆందోళన చెందుతున్నారు. 24 గంటల కరెంట్, ఏటా రెండు పంటలకు సరిపడా నీళ్లు, పెట్టుబడికి రైతుబంధు, దురదృష్ట వశాత్తు ఎవరైనా రైతు చనిపోతే రూ.5 లక్షల బీమా సదుపాయం కల్పించిన బీఆర్ఎస్ ప్రభుత్వంలో తమకు జరుగుతున్న ప్రయోజనాలపై చర్చించుకుంటున్నారు. ఎట్టి పరిస్థితిలో కాంగ్రెసోళ్లను నమ్మేదే లేదని, నమ్మితే గోస పడుతామని చెబుతున్నారు. తమకు అన్ని విధాలుగా అండగా ఉంటున్న బీఆర్ఎస్‌కే తమ మద్దతు ఉంటుందని స్పష్టం చేస్తున్నారు.

*– రాజన్న సిరిసిల్ల, నవంబర్ 27 (నమస్తే తెలంగాణ)*



## కరెంటు కోసం గోసలు పడ్డం

పదేండ్ల కింద కరెంటు కోసం గోసపడ్డం. రోడ్లెక్కి ధర్నాలు చేసినం. సబ్‌స్టేషన్లు ముట్టడించినం. రోడ్లకు అడ్డంగా కర్రలు పెట్టి నిరసనలుజేసినం. రాత్రిపూట కరెంటు పెట్టడానికి బాయికాడికి పోతే భయమయ్యేది. లోవోల్టేజీతో మోటర్లు కాలిపోయేవి. రేవంత్‌రెడ్డికి ఏం తెలుసని వ్యవసాయానికి మూడు గంటల కరెంటు చాలంటున్నడు? రాత్రిపూట కరెంటు కోసం బావులకాడికి పోతే తెలుస్తది రైతుల బాధ. తెలంగాణ వచ్చినంక సీఎం కేసీఆర్ సారు మా కష్టాలు తీర్చిండు. రాత్రి, పగలు కరెంటు ఇస్తుండు. ఏ ఇబ్బందులు లేకుండా ఎవుసం చేస్తున్నం. మోటర్లు కాలుడులేదు. కాంగ్రెసోళ్ల మాట ప్రకారం మూడు గంటల కరెంట్ ఇస్తే పంటలు ఎండిపోవాల్సిందే. మీరు ఇయ్యరు.. ఇంకొకరిని ఇయ్యనియ్యరు. అబద్ధాలు చెప్పి రైతులను మోసం చేయడం మంచిది కాదు.

**- గొల్లపల్లి ఎల్లం, రైతు (వీర్నపల్లి)**

## మూడు గంటల కరెంటు ముచ్చట మాకు కల్వది.



మూడు గంటల కరెంటు ముచ్చట మాకు కల్వది. కాంగ్రెస్ ప్రభుత్వం అన్నట్లు మూడు గంటల కరెంటు ఇస్తే రైతులు వ్యవసాయం చేయలేరు. తెలంగాణ ప్రభుత్వం ఇప్పుడు 24గంటల పాటు ఉచితంగా నాణ్యమైన కరెంటు ఇస్తున్నది. మేము 5 హెచ్‌పీ మోటర్లు పెట్టుకొని మంచిగా పంటలు పండించుకుంటున్నం. 10హెచ్‌పీ మోటర్ పెడితే భూగర్భ జలాలు అడుగంటి పోతాయి. కాంగ్రెసోళ్లు సెప్పినట్లు మా ట్రాన్స్‌ఫార్మర్ పరిధిలో నాతో పాటు ప్రతి ఒక్కరూ 10హెచ్‌పీ మోటర్ వాడితే ట్రాన్స్‌ఫార్మర్‌పై లోడ్ ఎక్కువై స్టాటర్, మోటర్ కాలిపోయే ప్రమాదం ఉంటుంది. ఇది రైతులకు ఆర్థికంగా నష్టం చేస్తుంది. మూడు గంటల కరెంటు, 10హెచ్‌పీ మోటర్లతో వ్యవసాయం జరుగదు.

**- ఈర్ణం రాజేశం, రైతు (రుద్రంగి)**

## ఇంటికి బాయికాడికి తిరుగుడైతుండే..

నేను చిన్నతనం సంది ఎవుసం జేత్తున్న. కాంగ్రెస్ రాజ్యంల ఎప్పుడు కరెంటు అత్తందో ఎప్పుడు పోతుందో తెలవకపోయ్యేది. గడియగడియకు ఇంటికి బాయికాడికి తిరుగుడైతుండే. నడిజాం రాత్రి కరెంటుతో అరిగోస పడ్డం. ఇప్పుడు 24 గంటల కరెంటుతో సంబురంగా ఎవుసం చేస్తున్న. ఎప్పుడుపడితే అప్పుడు స్టార్టర్ ఒత్తుతే మోటరు నుంచి నీళ్లు అత్తున్నయ్. కరెంటు కష్టాలు తీర్చింది కేసీఆరే.. ఇప్పటోళ్లకు అప్పటి కరెంట్ కష్టాలు తెలవదు. కాంగ్రెస్ నాయకులు చెప్పే 3 గంటలకు మూల కూడా పారదు. బోర్లైతే ఇరాం లేకుండా పోస్తున్నయ్. పంటలు మంచిగా పండుతున్నయ్. అప్పటి కరెంటు కష్టాలు ఇప్పుడుంటే ఎవుసం బంద్‌పెట్టి ఎక్కడనో జీతం ఉండేది.



**- మరాటి రాములు, మల్లుపల్లి (గంభీరావుపేట)**

## 10 హెచ్‌పీ మోటర్లతో బోర్లు ఎండిపోతయి



రేవంత్‌రెడ్డి అన్నట్లు రైతులు తమ వ్యవసాయ భూముల్లో 10హెచ్‌పీ మోటర్లు బిగిస్తే బోర్లు ఎండిపోతయి. కాంగ్రెస్ నాయకులకు ఎవుసం బాధలు తెలియవు. లోవోల్టేజీ సమస్యల్లేవు. మూడు గంటల కరెంటు, 10హెచ్‌పీ మోటర్లతో గ్యాపు ఇచ్చే బోర్లతో ఇక్కడ ఎకరం కూడా పారది. 10హెచ్‌పీ మోటర్‌తో పారించడానికి సరిపోయే నీరు కూడా మన ప్రాంతంలో లేదు. అందరూ 10హెచ్‌పీ మోటర్ వాడితే ట్రాన్స్‌ఫార్మర్‌పై లోడ్ ఎక్కువై స్టాటర్, మోటర్ కాలిపోతది. తెలంగాణ ప్రభుత్వం ఇప్పుడు 24గంటల పాటు ఉచితంగా నాణ్యమైన కరెంటు ఇస్తున్నరు. రైతులు సంతోషంగా వ్యవసాయం చేస్తున్నరు.

**- గుగులోత్ రమేశ్, రైతు (రుద్రంగి)**

## కాంగ్రెస్ వస్తే మళ్లీ కరెంటు గోసలే



నాలుగు ఎకరాల్లో వరి వేస్తున్న. ఉదయంసాయంత్రం పొలానికి నీళ్లపెట్టి మిగతా సమయంలో వేరేపనికి పోతున్న. నాడు కాంగ్రెస్ గవర్నమెంటు ఉన్నప్పుడు కరెంటు కోసం మస్తుగోస పడ్డం. వచ్చీరాని కరెంటుతో ఎవుసం చేసేందుకు అరిగోస పడ్డం. తెలంగాణ వచ్చినంక పుల్లు కరెంటు ఇయ్యవట్టె. పుష్కలంగా నీళ్లు ఉండవట్టి రెండు పంటలు పండిస్తున్నం. సమాజంలో గౌరవంగా బతుకుతున్నం. కాంగ్రెస్‌కు అవకాశం ఇస్తే కరెంటు కోతలు మళ్లొత్తయి. రైతులు అప్రమత్తంగా ఉండాలె. కేసీఆర్‌నే మళ్ల గెలిపించుకోవాలె.

**- భావన్‌పల్లి లింగయ్య, మర్రిగడ్డ (చందుర్తి)**

## ఏ రైతన్నా పెద్ద మోటర్ వాడుతడ?

కాంగ్రెసోళ్లు 3గంటల కరంట్ ఇత్తం, రైతులు 10హెచ్‌పీ మోటర్లు పెట్టుకోవాలనడం సిగ్గు చేటు. తెలిసిన రైతెవరైనా గంత పెద్ద మోటర్ వాడుతడా.. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నప్పుడు కరంట్ గోసలు చెప్పేటివి కాదు.



రాత్రులు బాయిల కాడికి పోయి ఎంతో ఇబ్బందులు పడ్డం. కరంట్ సక్రమంగా లేక మోటర్లు, ట్రాన్స్‌ఫార్మర్లు కాలిపోయేటియి. కాంగ్రెస్ అంటేనే రైతులకు భయం వేస్తుంది. కేసీఆర్ సీఎం అయినంకనే ఎవుసానికి 24గంటలు కరంట్ ఉచితంగా ఇచ్చి ఆదుకుంటుండు. ఇది రైతులం ఎట్లా మరిచిపోతం. ఇప్పుడు ఉన్న ప్రభుత్వం కంటే ఏం మంచిగ జేత్తరని కాంగ్రెస్‌కు ఓటేస్తం. మల్లా సీఎంగా కేసీఆర్ సారే ఉండాలని రైతులం కోరుకుంటున్నం. బీఆర్ఎస్‌కు ఓటేసి కేసీఆర్‌ను సీఎం చేసుకుంటం.

**- మారు కిషన్‌రెడ్డి, శాత్రాజుపల్లి (వేములవాడ)**

## 10హెచ్‌పీ మోటర్లు పెడితే గంట కూడా నడువదు

కాంగ్రెసోళ్లు మూడు గంటల కరెంట్ ఇత్తం, రైతులు 10హెచ్‌పీ మోటర్లు పెట్టుకోవాలనడం సిగ్గుచేటు. తెలిసిన రైతు ఎవరైనా గంత పెద్దమోటర్ వాడుతడా.. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నప్పుడు కరెంట్ గోసలు చెప్పేటివికాదు. రాత్రులు బాయిల కాడికి పోయి ఎంతో ఇబ్బందులు పడ్డం. కరెంట్ సక్రమంగా లేక మోటర్లు, ట్రాన్స్‌ఫార్మర్లు కాలిపోయేటియి. కాంగ్రెస్ అంటేనే రైతులకు భయంవేస్తుంది. కేసీఆర్ సీఎం అయినంకనే ఎవుసానికి 24గంటలు కరెంట్ ఉచితంగా ఇచ్చి ఆదుకుంటుండు. ఇది రైతులం ఎట్లా మరిచిపోతం. ఇప్పుడు ఉన్న ప్రభుత్వం కంటే ఏం మంచిగజేత్తరని కాంగ్రెస్‌కు ఓటేస్తం. మల్లా సీఎంగా కేసీఆర్ సారే ఉండాలని రైతులం కోరుకుంటున్నం. బీఆర్ఎస్‌కు ఓటేసి కేసీఆర్‌ను సీఎం చేసుకుంటం.

**- మాలోత్ నందు, లాల్‌సింగ్‌తండా (వీర్నపల్లి)**

